కర్నూలు | నంద్యాల

వార్త

27 ఏప్రిల్, 2025 ఆదివారం పేజీలు 4


# పాక్ దుశ్చర్యను ఖండిస్తూ బనగానపల్లెలో హిందు ముస్లింల ఐక్యత ర్యాలీ

**- ర్యాలీలో పాల్గొన్న ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లె, ఏప్రిల్26, ప్రభాతవార్త:** పాక్ ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా బనగానపల్లె పట్టణంలో హిందు, ముస్లిం సోదరులు కలిసికట్టుగా శనివారం సాయంత్రం జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని తమ నిరసనను తెలిపారు. స్థానిక విశ్వహిందు పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్, రాష్ట్రీయ స్వయం సేవక్, గణేష్ ఉత్సవ కమిటీ, వివిధ కుల సంఘాలు, వర్తక సంఘాలు మరియు వివిధ ముస్లిం పరిరక్షణ కమిటీ సంస్థలు కలిసికట్టుగా పాల్గొని తమ గళం విప్పి పాకిస్తాన్ దుశ్చర్యను ఖండిస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు, బనగానపల్లె సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, ఎస్ఐ దుగ్గిరెడ్డి, బి.టి.వెంకటసుబ్బయ్యలు విధి నిర్వహణలో ఉంటూనే కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. కశ్మీర్‌లో పాకిస్తాన్ తీవ్రవాదులు అతిదారుణంగా 26మంది హిందు యాత్రికులను చంపిన సంఘటనకు నిరసనగా వారి ఆత్మకు శాంతి కలిగేలా కొవ్వొత్తుల నిరసన ర్యాలీ బనగానపల్లె పట్టణంలోని హిందు సమాజం ఆధ్వర్యంలో సాయంకాలం 5గంటలకు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజారు, పాత పోలీస్‌స్టేషన్ మీదుగా పెట్రోల్‌బంకు కూడలి వద్దకు చేరుకుని అక్కడ జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ నిరసన ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.





# శ్రీశైలం రహదారిలో.. తారురోడ్డు పనులు

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్26, ప్రభాతవార్త**

శ్రీశైలం టు పాతళగంగ రహదారి మార్గంలో ముమ్మరంగా తారురోడ్డు పనులు చకచక సాగుతున్నాయి. నేషనల్ హైవే వారి ఆద్వర్యంలో దోర్నాల టు శ్రీశైలం రహదారి మార్గ మధ్యంలో సుమారు 3 కీలోమీటర్ల మేర ద్వంసం అయిన రోడ్డు ప్యాచ్ పనులను నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు రమారమి 2కోట్ల రూపాయల నిధులతో గుంతలు పూడ్చే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై నిత్యం హైదరబాద్ నుండి శ్రీశైలంకు వాహనాల రద్ది ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా కర్నూలు, విజయవాడ ప్రాంతాలనుండి కూడా శ్రీశైలంకు పెద్ద సంఖ్యాలో వాహనాల రద్ది ఉంటుంది. ఈ రహదారి ఘాట్ రోడ్డు కావడంతో గుంతలు పడుతుండడంతో ప్రమాదాలు జరుగుతు ఉంటాయి. వాహనాల రద్దికి అనుగుణంగా రోడ్డు అనువుగా ఉంటే ప్రమాదాలను నివారించేందుకు ఉపయేగకరంగా ఉంటుంది. ఈ ఘాట్‌రోడ్డులో తారురోడ్డు పనులు జరుగుతుండడం మల్లన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# వాడివేడిగా నగరపాలక.. సర్వసభ్య సమావేశం

- రూ.9.22 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- సమస్యల పరిష్కారం కోసం సభ్యుల పట్టు
- మూడు కూడళ్ళకు, రెండు ప్రాంతాలకు కొత్త పేర్లు



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

కర్నూలు నగరాభివృద్ధి ప్రధాన అజెండాగా నగర పాలక సర్వసభ్య సమావేశం జరిగింది. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో కౌన్సిల్ హాల్‌లో మేయర్ బి వై రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు సమావేశానికి హాజరయ్యారు. ముందుగా జమ్ముకాశ్మీర్‌లోని పహాల్గోలో పర్యాటకులపై ముష్కరుల దాడిలో మృతి చెందిన 28 మంది, ఇటీవల మృతిచెందిన 38వ వార్డు కార్పొరేటర్ గిప్సన్‌ల ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు సభ సభ్యులంతా మౌనం పాటించారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి తొలిసారి వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకు వేదికపై సత్కరించారు. అనంతరం మొత్తం 26 తీర్మాణాలపై పాలకవర్గ సభ్యులు చర్చించి అమోదం తెలిపారు. రూ.9.22 కోట్లతో రహదారులు, మురుగుకాల్వలు, ఇతరాత్ర అభివృద్ధికి పచ్చజెండా ఊపారు. సమావేశం ప్రారంభించిన కాసేపటికి కాస్త గందరగోళం ఏర్పడడంతో మేయర్ సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించే విధానంపై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సంతృప్తి వ్యక్తం





చేశారు. సమావేశంలో తాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల మర్మత్తులు విద్యుత్ శాఖ కొమ్మలను నరికేసి అలాగే వదిలేయడం వంటి సమస్యలపై వాడివేడిగా చర్చ సాగింది. అలాగే కార్పొరేటర్లు వారి వార్డుల్లోని సమస్యలను లేవనెత్తారు. వాటి పరిష్కారం కోసం డిమాండ్ చేశారు. ఈసందర ్భంగా ఎంపీ మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను మినిట్స్ పెట్టి వాటి పురోగతి స్థితిగతులను అయా సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. నగర పరిధిలో ఎక్కడికైనా నిమిషాల వ్యవధిలో వెల్లవచ్చని అధికారులు సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రతిపాదనను రూపొంది ంచాలని అదేశించారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ...

● వివరాలు 2లో



### కౌన్సిల్‌లో అమోదించిన తీర్మాణాల్లో కొన్ని...

తాగునీటికి సంబంధించి 88.234 ఎంఎల్‌డిల నీటిని క్లోరిన్ గ్యాస్‌సిలిండర్లు, ఫెరిక్ ఆలం సరఫరా, ప్రీ క్లోరినేషన్, కోస్ట్ క్లోరినేషన్ వంటివి చేయడానికి రూ.1.30 కోట్లు కేటాయింపు. వీధి దీపాల నిర్వహణ కోసం 21 మంది సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిన నియమించడానికి రూ.57 లక్షలు కేటాయింపు, 17వ వార్డు మారెమ్మ దేవాలయం వద్ద రూ.40 లక్షలతో మురుగుకాల్వ, సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమోదం, 19వ వార్డు సోమిశెట్టినగర్, సరస్వతి నగర్ నాజర్‌కాలనీ లక్ష్మి టౌన్ షిప్, వెంకటాద్రి కాలనీ, మణికంఠ హోం, బృందావన్‌కాలనీ, మారుతినగర్, జ్యూడిషియల్ కాలనీ, ఎల్కూరి స్టేట్ ప్రాంతాల్లో మేజర్ డిస్పోజల్ డ్రై నిర్మించడానికి రూ.1.31 కోట్లు కేటాయింపు, 45వ వార్డులో మురుగుకాల్వల వెడల్పునకు రూ.16 లక్షలు కేటాయింపు 45వ వార్డు శ్రీనగర్ కాలనీ నందు మురుగు కాల్వల నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు, 25వ వార్డు

● వివరాలు 2లో

# విద్యుత్ అధికారుల.. నిద్రావస్థ..!

**: మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరు**

**కర్నూలు ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలపై నాయకులు కొట్టుకుంటుంటే.. సదరు సమస్యలను రికార్డు చేసుకుని పరిష్కరించాల్సిన అధికారులు మాత్రం... చల్లటి గాలిలో కునుకు తీశారు. ఇది కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో కనిపించిన ఓ దృశ్యం. ఇలాంటి అధికారులా ప్రజలకు సేవలు అందించేది అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తోంది. శనివారం జరిగిన కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ కు చెందిన అధికారులు మొదటి వరుసలో కూర్చుని కునికి పాట్లు తీశారు. అప్పటికే సభలో తీవ్ర గందరగోళం జరుగుతుంది. కొన్ని వార్డుల కార్పొరేటర్లు మేయర్ పై ధ్వజమెత్తారు. తమ సమస్యలు పరిష్కరించడం లేదని గగ్గోలు పెట్టారు. మీటింగ్ హాల్ మొత్తం గందరగోళంగా ఉంది. అయినప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం తమకే మాత్రం సంబంధం లేదన్న చందంగా చల్లటి ఏసీలో మంచి కునికి పాట్లు తీశారు. కాగా ఈ విషయంపై మునిసిపల్ అధికారులు స్పందిస్తారా.. లేదా.. లేక స్పందిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే విషయం ఆసక్తికరం



# చదువే జీవితాన్ని నిర్ణయిస్తుంది

**- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

విద్యార్థి జీవితానికి పునాది పదవతరగతి అని బాగ చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రతిఒక్కరికి చదువే జీవితాన్ని నిర్ణయిస్తుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం ఉదయం కర్నూలు జిల్లా వ్యాప్తంగా పదవతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈసన్మాన కార్యక్రమానికి అన్ని యాజమాన్యాలలో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులు హాజరవ్వగా వారందరిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయని తాను భావిస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా 375 హిందీ పోస్టులు ఖాళీగా ఉన్న ఈరెండింటిని అధిగమించి ఫలితాలు రావడం సంతృప్తి నిచ్చిందన్నారు. విద్యార్థులు పదవతరగతి పాస్ అవ్వడం అంటే అకడమిక్ కేరీర్‌లో ఒక మెట్టని ఇది గమనించాలని అయితే ప్రతిభ ఒకరి సొత్తు కాదని మన కృషి, మన పట్టుదల, మనల్ని విజయతారాలకు చేరుస్తుందన్నారు. ఈఫలితాలు భవిష్యత్తులో పదవతరగతి రాసే విద్యార్థులకు స్ఫూర్తినిసు ్తందని వారిలో చైతన్యాన్ని కలిగించి మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందన్నారు. జిల్లాలో రాష్ట్రంలో తొలిసారిగి వర్చువల్ స్టూడియో ఏర్పాటు చేశామని నైపుణ్యం పేరుతో అనేక విద్యాసంబంధ కార్యక్రమాలను లైవ్ టెలికాస్ట్ చేస్తు విద్యార్థులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించే సాంకేతిక సమాచార విప్లవంగా మారుతుందన్నారు. ఏవరికైనా మలుపు అన్నది పదవతరగతితోనే అరంభం అవుతుందని ఇదే విద్యార్థి అసలైన జీవితానికి దారులు పరుస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షిస్తున్నానని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ప్రభుత ్వ యాజమాన్యంలో గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ బి క్యాంపు పాఠశాలకు చెందిన 586 మార్కులు, జడ్పీహెచ్ఎస్ వీవర్స్ కాలనీకి చెందిన ఎం ప్రేమ్‌కుమార్ 588 మార్కులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏపీజే అబ్దుల్ కలాం ఉన్నత పాఠశాలకు చెందిన టి సాయి లిఖీత 595 మార్కులు, ప్రైవేట్ యాజమాన్యంలో 597 మార్కులు సాధించిన ఏడు మంది విద్యార్థులు షేక్ మెహమ్మద్, నారాయణ, ఎమ్మిగనూరు కీర్తన, నారాయణ, ఏల్కుర్ ఏస్టేట్ టి గాయత్రి కేశవరెడ్డి, విఆర్ కాలనీ గీతిక శ్రీచైతన్య శ్రీనగర్ కాలనీ, సలీమా రూట్ గ్లోబుల్ హైస్కూల్ ఆదోని, గోవింద నందు ఆక్షర ఆదోని, హరిణి బాష్యం ఆదోని, అలగే ఏపీ మోడల్ స్కూల్ కోడుమూరుకు చెందిన జి సోహెల్ 583, కరూ ్నలు బిసి వేల్ఫేర్ యాజమాన్యానికి చెందిన వెల్దుర్తి ఎంజెపిహెచ్ఎస్ హాస్య 592 మార్కులు, కెజిబివి పంచాలింగాలకు చెందిన వై దేవిక 576 మార్కులు, ఏపీఆర్ఎస్ పంచాలింగాలకు చెందిన శ్రీనిత్య 592 మార్కులు, ఏపీఎస్‌డబ్ల్యుఆర్ బి క్యాంపు చెందిన ఎం ప్రమీల 587 మార్కులు ట్రైబల్ వేల్ఫేర్, ఆలూరుకు చెందిన పి అంజలి 564 మార్కులు సాధించిన విద్యార్ధులను జిల్లా కలెక్టర్ మరియు డిఈఓ తదితర జిల్లా అధికారులు శాలువ మెమోంటో కిరీటంతో ఘనంగా సత్కరించారు.

## గ్రామీణ విద్యార్థినికి సబ్‌కలెక్టర్ అభినందన

**మంత్రాలయం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన గ్రామీణ విద్యార్థిని తలారి గీతాంజలినిఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన తలారి రఘువీర్ నాయుడు, సుమలత కుమార్తె గీతాంజలి ఆదే గ్రామంలోని మోడల్‌స్కూల్‌లో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాసి 600 మార్కులకు గాను 544 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్‌స్కూల్ విద్యార్థిని ఉత్తమంగా మార్కులు తెచ్చుకొని మోడల్‌స్కూల్‌కు, స్కూల్ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చింది. ఇందులో భాగంగా సబ్‌కలెక్టర్ ప్రభుత్వం తరుపున విద్యార్థినిని శాలువాతో ప్రత్యేకంగా అభినందించి ఉచితంగా డైరీని అందజేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ ప్రభుత్వం తరుపున పాఠశాలలో మంచిగా చదివి ఉత్తమ మార్కులు సాధించడం శుభపరిణామమన్నారు. భవిష్యత్‌లో మంచి చదువులు చదివి సమాజానికి సేవలు అందించాలని సబ్‌కలెక్టర్ ఆకాక్షించారు.

# చోరీ సొమ్ము.. రికవరీ చేయండి

**: జిల్లా క్రైమ్ మీటింగ్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

గస్తీలు , తనిఖీలు పెంచాలి. నిఘా పటిష్టం చేయాలి. దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలిసబ్ డివిజన్ల వారీగా క్రైమ్ పార్టీ పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని, రికవరీ పర్సంటేజీలు బాగా పెంచాలని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. నేర నియంత్రణకు బాగా కృషి చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవాలన్నారు . డ్రంకెన్ డ్రైవింగ్ వలన ఎక్కడ అయినా రోడ్డు ప్రమాదాలు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ప్రతి రోజూ డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెజిస్ట్రేట్‌లను కలిసి కేసుల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిపిల పర్యటనలున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా పై గట్టి నిగా ఉంచాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాలను పర్యటించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ప్రతి ఆదివారం ఖచ్చింతగా రౌడీషీటర్లను పోలీసుస్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేయాలన్నారు. అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.



# సెలవుల్లోనూ..చదువుల బాధలు..!

- ప్రైవేట్ కళాశాలల నిర్వాకం
- వేసవి సెలవుల్లోనూ విద్యార్థులు రావాల్సిందేనని హుకుం
- జేఈఈ, ఎంసెట్ ర్యాంకుల పేరిట చితికిపోతున్న విద్యార్థులు
- సంవత్సరం పొడవునా పుస్తకాలతో కుస్తీ
- ప్రత్యేక కోర్సుల పేరిట అధిక ఫీజులు
- ప్రైవేట్‌లో నో (ఫైర్) సేఫ్టీ..?
- కన్నెత్తి చూడని యూనివర్సిటీ, జిల్లా విద్యాశాఖాధికారులు

**" ప్రైవేట్ కళాశాలల నిర్వాకంతో వేసవి సెలవుల్లోనూ విద్యార్థులకు చదువల బాదలు తప్పడం లేదు. జేఈఈ, ఎంసెట్ ర్యాంకుల పేరుతో సంవత్సరం పొడవునా పుస్తకాలతో కుస్తీ పట్టిస్తున్నారు. ప్రత్యేక కోర్సుల పేరిట తల్లిదండ్రులు జేబులను ఖాళీ చేస్తున్నారు. ఎవరైనా వేసవి సెలవులు కదా అంటే మీకు ర్యాంకులు రావాలా..వద్దా..? అంటూ కరకుగా సమాధానం చెబుతున్నారు. ఆదోని బైపాస్ రోడ్డు నందు రేకుల షెడ్ల కింద కాలేజీ నడుపుతూ.. గీతా మందిరం దగ్గర ఉన్న ఓ కళాశాలను లీజుకు తీసుకొని అక్కడ నుంచి మరోచోటుకు మార్చి విద్యాను వ్యాపారంగా మార్చేసి అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తినట్లు సమాచారం..మరో కాలేజి అధినేత వీవర్స్‌కాలనీలో రేకుల షెడ్ల కింద చదువులను కొనసాగిస్తూ..నేడు మరో రెండు కళాశాలలను ఏర్పాటు చేసే స్థాయికి ఎదగడం చూస్తే విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యాని వ్యాపారంగా మార్చడమే ఇందుక ప్రధాన కారణంగా చెప్పవచ్చు అంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు."**

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలో పుట ్టగొడుగుల్లా ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా ఆదోని బైపాస్ రోడ్డు, వీవర్స్ కాలనీ, ఆంజనేయ స్వామి దేవాలయం పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో, కొండవీటి ప్రాంతం, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో కళాశాలలు ఉన్నాయి. వీటిలో నాలుగు కళాశాలల్లో వేసవి తరగతులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు రోజురోజుకు చదువు ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రథమ సంవత్సరం పరీక్షలు పూర్తయి గత కొద్ది రోజులకే ద్వితీయ సంవత్సరం మార్కుల టార్గెట్ అంటూ తరగతులు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులకు కొన్నేళ్ల కిందట వరకు ప్రత్యేక తరగతులు పెట్టేవారు. ప్రస్తుతం కాలానికనుగుణంగా ప్రథమ సంవత్సరం పూర్తి కాగానే ద్వితీయ సంవత్సర తరగతులతో పాటు, జేఈఈ, ఎంసెట్ తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో అనేక ప్రైవేటు కాలేజీలు



ఇంటర్ మొదటి ఏడాది ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు రెండవ ఏడాదికి ప్రత్యేక తరగతులను ప్రారంభించాయి. ఇందుకు సంబంధి ఆయా కాలేజీలు విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఎక్కువ మార్కుల సాధించిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించి వారిని తరగతులకు వచ్చేలా యాజమాన్యాలు పథకాలు రచిస్తున్నాయి. ఇందు కోసం విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి ఫీజుల రాయితీ, ఎవరికో వచ్చిన ర్యాంకులను కాలేజీ ఖాతాలో చూపి మభ్యపెడుతున్నాయి. అనేక మంది విద్యార్థులకు మానసిక ఒత్తిడితో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా వారు కన్నెత్తి చూడకపోవడంతో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా సహకరాన్ని అందిస్తుండటంతో విద్యార్థులది ఏమీ చేయలేని నిస ్సహాయ స్థితి నెలకొంది.

**– కోచింగ్‌ల పేరుతో క్లా(కా) సులు..!**

వేసవి సెలవులు వచ్చాయి అనగానే విద్యార్థులు వేసవి టూర్లు, సరదాలపై ఆలోచన సెలవులకు ముందే వారి మనసులో నాటుకుపోయేది. కానీ ఇది ఒకప్పటి మాట. వేసవి సెలవులు అనేవి చరిత్రగా చెపు ్పకునే పరిస్థితికి నేటి తరం విద్యార్థులు వచ్చారంటే అతిశయోక్తి కాదు. కొన్ని ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకో కుండా ఫలితాలు వెలువడిన కొన్ని రోజులకే కోచింగ్ పేరుతో క్లాసులు పెట్టి విద్యార్థులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేయడమే కాకుండా వేల రూపాయలు వసూళ్ల చేస్తున్నారు. విద్యార్థులు మానసిక ఉత్సాహంగా ఉంటేనే వారిలో సృజనాత్మకత పెరుగుతుంది. కానీ దీనికి భిన్నంగా నేటి విద్యావ్యవస్థ తయారైంది. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వత్తాసు పలకడంతో ప్రైవేట్ కళాశాలల ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది. జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**– ప్రైవేట్‌లో నో (ఫైర్) సేఫ్టీ..?**

ప్రైవేట్ స్కూళ్లు , కళాశాలల యాజమానాయలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. కానీ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల యాజమాన్యాలు నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా గ"లీజు" భవనాల్లో విద్యాను కొనసాగిస్తున్నా అటు వైపు కన్నెత్తి చూసే అధికారులు కరువయ్యారు. జిల్లా ఫైర్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో ఫైర్ పరికరాలు ఉన్నా అవి కాలం చెల్లినవే. జిల్లా అధికారులు పర్యవేక్షణ లేక పోవడంతో కొంతమంది కాలేజీ యాజమాన్యాలు గ"లీజు" భవనాల్లో రేకుల షెడ్ల కింద విద్యను కొనసాగిస్తున్నారు.

● వివరాలు 2లో

# శ్రీశైలక్షేత్రాభివృద్ధికి.. నివేదికలు ఇవ్వండి

**- శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి**

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీశైలమహా క్షేత్రాన్ని, క్షేత్ర పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వేనెంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శ్రీశైలక్షేత్ర అభివృద్ధిపై జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, సంబంధిత అధికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఆర్‌ఓ రామునాయక్, డిఎఫ్ఓ సాయిబాబా, శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్‌డిఓ అరుణజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఇ శివప్రసాదరెడ్డి, జిల్లాపర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, ఎపిటిడిసి డివిఎం లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ శ్రీశైల దివ్య క్షేత్రంతోపాటు చుట్టుప్రక్కల ఉన్న పరిసర ప్రాంతాలను, ఆధ్యాత్మికంగా, పర్యాకపరంగా, ఆహ్లాదకరంగా అభివృద్ది చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నామని, ఇందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు సర్వేనెంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం మూడురోజుల పాటు శ్రీశైలంలోనే ఉండి పరిసరప్రాంతాల్లో ఉన్న ప్రకృతి అందాలను దర్శించేందుకు వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి, క్యూలైన్స్, రవాణా, పార్కింగ్, తదితర మౌలిక సదుపాయాలు తదితర 9 కాన్సెప్టలతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. ఇందులో భాగంగానే సున్నిపెంట ప్రాంతంలో గుర్తించిన 178 ఎకరాల రెవెన్యూ భూముల్లో 50 ఎకరాలు పర్యాటకశాఖకు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టరు తెలిపారు. గతంలో ఇరిగేషన్‌కు సంబంధించి 1468.52 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో 719 ఎకరాలు వివిధశాఖలకు కేటాయించినట్లు కలెక్టరు తెలిపారు.

# శ్రీశైలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నన్నారి తయారి కేంద్రంగా ఆత్మకూరు

**: అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసిన ఐటిడిఏ పిఓ**

**: రూ.25లక్షలతో చెంచు గిరిజన అభివృద్ధికి పాటుపడతాం**



**ఆత్మకూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పిస్తామని శ్రీశైలం ఐటిడిఏ పిఓ వెంకటశివప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని అర్బన్ కాలనీలో ఐటిడిఏ ఆధ్వర్యం లో నన్నారి తయారి కేంద్ర అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేశారు. రూ. 25లక్షలతో చేపడుతున్న గిరిజన అభివృద్ధికి అన్ని మౌళికసదుపాయాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ కేంద్రంలో మంచినీటి వసతులు, చెంచులకు కావాల్సి న సదుపాయాలు కల్పించే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఐటిడిఏ పిఓ శివప్రసాద్ మాట్లాడుతూ శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు డివిజన్ పరిధిలో నివశించే చెంచు గిరిజనులకు నన్నారి తయారి శిక్షణ ఇవ్వడం పూర్తయిందని గుర్తు చేశారు. తయారి కేంద్రంగా ఆత్మకూరు పట్టణంలో నన్నారి ఏర్పాటుచేసే విదంగా గిరిజనులు ముందుకు రావడం హరి ్షంచదగ విషయమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఆత్మకూరు ప్రాంతంలోని పెచ్చెర్వు, నాగులూటి, బైర్లూటి, అమలాపురం, ఇందిరేశ్వరం, కొట్టాలచెరువు, రుద్రకోడూరు చెంచు గూడెలలో ఐటిడిఏ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సబ్సీడి సంక్షేమ పథకాలను త్వరలోనే అందిస్తామని వివరించారు. త్వరలోనే ఐటిడిఏకు నిధులు వస్తే అర్హులైన లబ్దిదారులను గుర్తించి పొటెళ్లు, మేకలు, బర్రెలతో పాటు వివిద సబ్సీడి రుణాలు, యూనిట్ ద్వారా గిరిజనులకు అందించి వారి అభ్యూన్నతికి పాటుపడతామని విలేకరుల సమావేశంలో ఐటిడిఏ పిఓ వెంకటశివప్రసాద్ తెలియజేశారు. వీరి వెంటా ఐటిడిఏ అసిస్టెంట్ మేనేజర్ కేజి.నాయక్, పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ ప్రదీప్‌కుమార్, ఎన్ఆర్ఈజిఎస్ ఐటిడిఏ ఏపిఓ నాగార్జున, చెంచు గిరిజన సమైఖ్య అధికారి యూసుప్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**- ఉగ్రవాదాన్ని పూర్తిగా అణిచివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**- విశ్వ హిందూ పరిషత్ నాయకులు**



**కౌతాళం, ఏప్రిల్26, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ బంధు వులందరూ ఇటీవల జమ్ముకాశ్మీర్‌లోని పాహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశంలో ఉన్న హిందూ, ముస్లీంలు ఐక్యంగా ఉండాలని దేశం పాకిస్తాన్ చేసే కవ్వింపు చర్యలకు బెదరకుండా ఐక్యతను విడనాడకుండా భవిష్యత్‌లో మనమంతా ఐక్యంగా ఉండాలన్నారు. పొరుగు దేశానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. భారతదేశం తీసుకునే అన్ని చర్యలకు మద్దతు ఇస్తున్నామన్నారు. ఉగ్రవాదుల్ని ఏ రూపంలో ఉన్న దాన్ని తుదముట్టించాలని, కూకటి వేళ్లతో పెకలించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఆర్మీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటపతిరాజు, గురురాజగౌడ్, రాజానంద్, నరేష్, మంజునాథ్, పరమేష్, ప్రతాప్, రామకృష్ణ, మహేష్, నారాయణ, భాస్కర్, కృష్ణ, మణికంఠ, లింగ శ్రీరామ్, ఉపేంద్ర, గొట్టయ్య, ఈడగ మహేష్, లింగేష్, హిందూ బంధువులు, యువత పాల్గొన్నారు.

## తాను మరణిస్తు మరోక వ్యక్తి జీవితానికి వెలుగునింపిన ప్రసాద్‌రావు

**-ఎస్టీయు సీనియర్ నాయకుడు ప్రసాద్‌రావు మృతి తీరనిలోటు**



**కర్నూలు విద్య, ఏ ప్రిల్ 26, ప్రభాతవార్త:** ఎస్టీయు సీనియర్ నాయకులు ఎన్ ప్రసాద్‌రావు తాను మరణిస్తు రెండు కళ్ళను దానం చేసి మరొక వ్యక్తి జీవితానికి వెలుగు నింపి నేటి సమాజానికి ప్రసాద్‌రావు ఆదర్శప్రాయుడని ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శి ఎస్ గోకారి, టికే జనార్ధన్ మౌలాలి, అజాం బేగ్, రాష్ట్ర పూర్వ ప్రధానకార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్‌లు ప్రశంసించారు. శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్టీయు ఆధ్వర్యంలో స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ప్రసాద్‌రావుకు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన సంస్కరణ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎస్టీయు ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి టికే జనార్ధన్, మౌలాలి, అజాంబేగ్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు సి రమేష్, ఉమ్మడి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ఇక్బాల్, వీరచంద్రయాదవ్, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ మిత్రులు హాజరయి ప్రసాద్‌రావు అమర హే ఐ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలుచేస్తు పూలమాలతో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర ్భంగా వారుమాట్లాడుతూ ఎన్ ప్రసాద్‌రావు ఏప్రిల్ 4న అగ్రసేని టవర్స్ నందు ఉదయం పాఠశాలకు వెళ్లడానికి స్నాం చేస్తున్న సమయంలో గుండెపోటుతో అకస్మికంగా మరణించడం దురదృష్టకరమన్నారు. ప్రసాద్‌రావు నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఎస్టీయు నాయకుడిగా ఉంటూ విద్య ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేవారన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు సురేష్, దేవదాస్, గోవింద్, వెంకటరాముడు, గోవిందనాయక్, ఉల్తాప్ప,వెంకటరమణ, మౌలాలి,సుబ్బరాయుడు, నూర్ అహమ్మద్, శివనాగిరెడ్డి, శ్రీనివాసులు, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ టాప్‌లను వినియోగించి విద్యుత్ బిల్లులను అదా చేసుకోండి-ఎడిఈ



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 26,ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రదాన మంత్రిసూర్య ఘర్ యోజన పథకము కింద గృహవినియోగదారులు వారి ఇండ్లపై సోలార్‌గ్రూప్ టాప్ నిర్మించుకోవడము ద్వారా విద్యుత్ బిల్లులు అదాయ చేవచ్చని సూచించారని ప్రతి ఒక్కరు తమ ఇండ్లపై ఈ సోలార్ టాప్‌ను అమర్చుకుని కరెంటు బల్లులు అదాచేసుకోవాలని కోవెలకుంట్ల విద్యుత్ ఎడిఈ సతీషకుమారరెడ్డి సూచించారు. శనివారము కోవెల కుంట్ల పట్టణంలోని ఇండోరుస్టేడియంలో బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళలకు ప్రభుత్వం టైలరింగులో ఉచితంగా శిక్షణ ఇస్తుంది.అందులోబాగంగా శిక్షణాకార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు విద్యుత్ శాఖ తరుపున ఎడిఈ సతీష్‌కుమారరెడ్డి సోలార్‌టాప్‌పై అవగాహణ కల్పించారు. ఈసందర్భముగా ఎడిఈ మాట్లాడుతూ ప్రదాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు.విద్యుత్ బిల్లుఉ తగ్గడమే కాకుండా కేంద్రం రాయితీ సౌకర్యము కూడా కల్పించిందన్నారు.సొంత ఇల్లుకలిగిన వారికి ఈ పథకానికితక్కువ వడ్డికే బ్యాంకురుణాలు లబిస్తాయి అన్నారు. ఇంటిపై కప్పుపై కనీసము 10చదరపు మీటర్లు లేక 100చదరపు అడుగులుస్థలంలో 1కెడబ్యుయుపి సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.ఈ పథకానికి ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని ఇంకా మొత్తం బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణ ం కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశమును సద్వినియోగముచేసుకోవాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో ఎఉ అనంతరామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి-2025 ఫలితాల్లో గుడ్‌షెప్పర్డ్ విజయభేరి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సి-2025 విడుదల చేసిన ఫలితాల్లో స్థానిక గుడ్‌షెప్పర్డ్ స్కూల్ (గౌతమ్‌నగర్) విద్యార్థులు విజయభేరి మోగించారు. కె శిరిష 591/600 మార్కులతో మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. అదేవిధంగా సాయి వెంకట్ 586 మార్కులు, అక్షయ 580 మార్కులు అంతేకాకుండా 570 మార్కులకు పైగా 8 మంది విద్యార్థులు, 550కి పైగా 18మంది విద్యార్థులు, 500కు పైగా మార్కులు 35 మంది విద్యార్థులకు రావడం జరిగింది. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు కరస్పాండెంట్ జి ఏసుదాసు అభినందనలు తెలిపారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్26,ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు శనివారంనాడు హైదరాబాద్ వాస్తవ్యులు డి.కిరణ్‌కుమార్ దపంపతులు రూ.1,00,000/-ల విరాళమును పర్యవేక్షకులు గంజి రవికి అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఇంటి పన్నులు గ్రామాల్లో పారిశుద్య పనులపై దృష్టిపెట్టండి



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** పంచాయితీలో ఇంటి పన్నులు, అలాగే పారిశుద్య పనులపై దృష్టిపెట్టాలని ఈఓఆర్డి ప్రకాశ్‌నాయుడు సెట్రకరీలను అదేశించారు. శనివారము కోవెలకుంట్ల పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ 2024-2025 సంవత్స రమునకుగాను అయా గ్రామపంచాయితీ పరిదిలో ఉన్న ఇల్లకసంబందించిన పన్నుల వసూలు చేయడములో శ్రర్ద చూపాలని అయన చెప్పారు.అలాగే నీటి ట్యాంకులను పరిశుబ్రంగా ఉంచాలని కోరారు. వాటితో పాటు గ్రామల్లో ఉన్న బోర్లు రిపేరు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**- ఆదోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్**



**ఆదోనిలీగల్, ఏప్రిల్26, ప్రభాతవార్త;** పహల్గాంలో హిందువులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి ఉరి తీయాలని ఆదోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సా ్థ ఇక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విహారయాత్రకు వెళ్లిన యాత్రికులను వారి యొక్క మతం పేరు అడిగి మరీ చంపిన తీవ్రవాదులను బహిరంగ ప్రదేశాల్లో ఉరి తీయాలన్నారు. ఈ ఉగ్రవాద సంస్థలను ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు సరైన సమాధానం ఇవ్వాలని భారతదేశ ఆర్మీకి దేశ ప్రధాని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దేశంలో ఉన్న హిందూ పౌరులనుగానీ, ముస్లీం పౌరులు, క్రిస్టియన్ పౌరులకు గానీ ఉగ్రవాది దాడి చర్యను ఈ వర్గాలన్నీ కూడా ఖఢించాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. బాధితా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాయన్న, శేఖర్, రవి, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## అంసాఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**గోనెగండ్ల,ఏప్రిల్,26,ప్రభాతవార్త**



ఎంతటి వారైన ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ప్రజలు ఘర్షణలకు దూరంగా ప్రశాంతమైన జీవితం గడపాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు.శనివారం సాయంత్రం గోనెగండ్ల గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కొంత మంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు.గ్రామాలాలో ఆసాంఘిక కార్యక్రమాలు జరిగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు.ద్వీచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు.ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ ఓరియేంటేషన్ పోగ్రామ్

**బనగానపల్లె, ఏప్రిల్26, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె శాఖ గ్రంథాలయంలో సమ్మర్ ఓరియేంటేషన్ పోగ్రామ్ ఈనెల 28వ తేది నుంచి మే 6వ తేది వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతుందని గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ శనివారం తెలిపారు. ఈ సందర ్భంగా జలాల్ బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బయట ఎండలో తిరగనివ్వకుండా గ్రంథాలయానికి పంపాలని తద్వారా ఇక్కడ అనుభవ ఉపాధ్యాయులతో చదివించడం, కథల ద్వారా నీతిని బోధించడం, డ్రాయింగ్ ద్వారా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, క్యారమ్‌బోర్డు, చదరంగం ఆటలతోపాటు జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడునని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాల్గొనేలా తమ పిల్లలకు గ్రంథాలయంలో సభ్యులుగా చేర్పించి పిల్లల్లో గ్రంథ పఠనం అలవడేలా అలవాటుగా మారితే తద్వారా సమాజ సేవలో భావిభారత పౌరులుగా చూడవచ్చునని తెలిపారు. పిల్లలను సెల్‌ఫోన్ల నుండి దృష్టి మళ్లించి వారి మానసిక స్థితి నుండి కాపాడుటకు ప్రతిఒక్కరు తమ పిల్లల భవిష యత్తు గురించి ఆలోచించి గ్రంథాలయాల బాటపట్టేలా కనీసం ఒక గంటైనా గడిపేలా పిల్లల తల్లిదండ్రులు చూడాలన్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అనే సూక్తిని గ్రహించి చర్య గైకొనగలరని తెలియజేశారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు కార్యక్రమం నిర్వహింపబడునని ఆయన తెలిపారు.

## టైలరింగ్ నేర్చుకోవడము ద్వారా కుటుంబానికి బాసటగా నిలుస్తారు



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** మహిళలు కుట్టుమిషన్ అంటే టైలరింగ్ చేర్చుకడము ద్వారా కుటుంబానికి బాసటగా నిలువ వచ్చుని యంపిడిఎఓ, వరప్రసాదు వెలుగు ఎపియంచంద్రశేఖరు అన్నారు. కోవెలకుంట్ల వెలుగుకార్యాలయంలోబిసి మహిళలకు రాష్ట్రభుత్వం టైలరింగు శిక్షణను ఉచితముగా అందిస్తున్నది. అందులో బాగంగా కోవెకుంట్ల పట్టణంలోని వెలుగు కార్యాలయం, ఇండోరుస్టేడియంలో ఏర్పాటు చేసిన మహిళలకు కుట్టుశిక్షణ కార్యాక్రమము తనికి చేశారు. అ శిక్షణను శనివారము మద్యహ్నాము యంపిడిఓ వరప్రసాదు, ఎపియం చంద్రశేఖరు దర్శించారు. ఈసందర్బముగా వారు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూప్రభుత్వం అందిస్తున్న అవకాశమను మహిళలు సద్వినియోగము చేసుకుని ఎవరిపై అదారపడకుండా మీ కాళ్లమీద నిలబడాలని సూచించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి : ఆర్డీవో నాగజ్యోతి

**ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నను అభినందించిన ఆర్డీవో**



**ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త** వేసవి కాలంలో క్రీడాకారులకు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సద్వినియోగం చేసుకునే విధంగా క్రీడాకారులు ముందుకు రావాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఎల్ రమేష్ బాబు, తెలిపారు శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ కెవికె స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ముందుగా క్రికెట్ బ్యాటింగ్ ఆడి క్రీడల్ని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేశారు విలేకరుల సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు క్రీడలపై ఉత్సాహాన్ని నింపుకోవాలని తెలియజేశారు క్రీడలు మానసిక ఉల్లాసని ఇస్తాయని తెలిపారు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు త్వరలోనే వేసవి క్రీడ శిక్షణ ఏర్పాటు చేసి సమ్మర్ క్యాంపు అవగాహన సదస్సులు నిర్వహించే విధంగా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా రాష్ట్ర క్రీడాభివృద్ధి చైర్మన్ రవి నాయుడు ఇచ్చిన ప్రోత్సాహం క్రీడాకారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు సామాజికవేత రేడియం నూర్ డాక్టర్ మన్సూర్, నూర్ బేగ్, మోమిన్ మునీర్, షాహిద్, తైక్వాండో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, కోకో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, టైగర్ బాబు, మహబూబ్ క్రీడాకారులు పాల్గొన్నారు

## ఘనంగా వరాహ జయంతి మహోత్సవం

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీఅహోబిల లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం ఎగువ అహోబిలంలో కొలువైన శ్రీవరాహ సన్నిధిలో శనివారం వరాహ జయంతి మహోత ్సవం ఘనంగా నిర్వహించారు. వరాహ జయంతి మహోత ్సవంలో భాగంగా మహాసుదర్శన హోమం, నవకలశ తిరుమంజనం, అహోబిలం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్, కళ్యాణ రంగన్, కృష్ణామాచారి, సతీష్ స్వామిలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉభయదారులుగా శ్రీరంగారావు గోష్టి సభ్యులు ఆళ్లగడ్డ ఎలక్ట్రికల్ ఏడి రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాద్, మెడికల్ చంద్ర, కూరపాటి చంద్ర, ఆళ్లగడ్డ ఏఈ వెంకటకృష్ణయ్య వ్యవహారించారు. అనంతరం వచ్చిన భక్తులకు రంగారావు గోష్టి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులచే 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

## విద్యాసంస్థల బ్యానర్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**ఆదోనిలీగల్, ఏప్రిల్26, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల బ్యానర్లను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆదోని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణను కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి శేఖర్ మాట్లాడుతూ ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ, శ్రీచైతన్య, అక్షరశ్రీ, పద్మావతి, నోబుల్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, విశ్వనారాయణ తదితర కాలేజీల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను మభ్యపెట్టి కాలేజీ గొప్పలను ఫ్లెక్సీల రూపంలో ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్నాయన్నారు. వెంటనే బ్యానర్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా చేసేందుకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించండి

**కొత్తపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామ పంచాయితీలోని జానాలగూడెం, బలపాల తిప్ప గ్రామాల్లో నీటి సరఫరా చేసేందుకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయం కల్పించాలని జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి కోరారు. శనివారం జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల్లో నీటి సమస్య తెలుసుకునేందుకు గ్రామ సర్పంచ్ బాల ఎల్లయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జుబేర్‌తో కలిసి పరిశీలించారు. ఈసందరర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల్లో వేసవికాలం తీవ్ర నీటి ఎద్దడి ఉందన్నారు. ఈసమస్యను పరిష్కరించేందుకు జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.5 లక్షలు, జలజీవన్ మిషన్ నుండి రూ.4 లక్షల నిధులు విడుదల అయ్యాయన్నారు. ఈరెండు గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు త్వరలో పైపులైన్లు వేయనున్నట్లు తెలిపారు. అయితే పైపులైన్ వేసినా కొత్త వేసిన విద్యుత్ లైన్లు సింగిల్ ఫేస్ కావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఉందన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ఈగ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తాగునీటి కొరత లేకుండా చేయవచ్చన్నారు. ప్రస్తుతం సోలార్‌తో నడిచే మోటార్ ఒకటి మా త్రమే అరకొరగా పనిచేస్తుందన్నారు. అక్కడి వారు చేతి పంపుల ద్వారా దూర ప్రాంతాల నుండి నీటిని తెచ్చుకొని పశువులకు, మనుష్యులకు వాడుకుంటున్నారన్నారు. ఈసమస్య తీర్చేందుకు విద్యత్ అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాగంపల్లి సొసైటి మాజీ చైర్మన్ గౌరు జనార్థన్‌రెడ్డి, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి

**ఆస్పరి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని పత్తికొండ సిహెచ్‌సి జనరల్ ఫిజిసియన్ డాక్టర్.ఆది అన్నారు..శనివారం మండల పరిధిలోని కల్లపరి గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జజ్వరాల నియంత్రణకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించాలి తాగు నీటిని కాచి వడకట్టి తాగాలని, మల విసర్జన తరువాత భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ రఘురాంరెడ్డి, డాక్టర్లు బలకష్ణరెడ్డి, దుర్గబాయి, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మే1 నుంచి కళారాధన ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం

**నంద్యాల టెక్కె, 26 ఏప్రిల్, ప్రభాతవార్త:**

మే1 నుంచి 31వ తేది వరకు కళారాధన ఆధ్వర్యంలో ఉచిత లలిత కళల శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ జి.రవికృష్ణ, కార్యక్రమ కో ఆర్డినేటర్ రంగనాథ్‌లు తెలిపారు. కళాసాధన-2025 పేరిట నిర్వహించే ఈ శిబిరంలో శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్యపఠనం, సంస్కృత శ్లోకాలు, కవితా గానం, కవితారచన, చదరంగం, కరాటే, తైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22మంది కోచ్‌లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత 23 సంవత్సరాలుగా ఈ శిక్షణ శిబిరంను నిర్వహిస్తున్నామని వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళలు, క్రీడలు, బాలల మానసిక వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో రాణించడానికి అవకాశాలు మెరుగుతాయన్నారు. శిబిరంలో శిక్షణ పొందడానికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఇతర వివరాల కోసం 8309735050, 9959307424 నంబర్లల్లో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## వేలం పాటలు పూర్తి



**నంద్యాల టెక్కె, 26 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల పరిధిలోని సింగంశెట్టి సుందరమ్మ భూములకు సంబంధించిన వేలం పాటలు శనివారం పూర్తయినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. నంద్యాల మండల పరిధిలోని సర్వే నంబరు 1544/1 నందు 5.02 ఎకరాలు మరియు మూలసాగరంలోని 112/ఎ నందు 7.14 ఎకరాలు, 159 సర్వే నంబరులోని 16.58ఎకరాలకు ఎంపీపీ శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన ఎంపీడీఓ సుగుణ శ్రీ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. 112/ఎ, 159 సర్వే నంబర్లకు ఎకరాకు రూ.36వేలు, 1544/1 సర్వే నంబర్ల పొలాలకు రూ.43వేలు పాట పాడి మూడు సంవత్సరాల కౌలును దక్కించుకున్నారు. కౌలు మొత్తంను 15రోజుల్లో చెల్లించాలని లేనిపక్షంలో వారి డిపాజిట్ మొత్తంను వాపసు చేసి తిరిగి వేలం పాటలు నిర్వహిస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్‌డీ నాగజ్యోతి, కార్యాలయ ఏఓ షాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాడివేడిగా నగరపాలక.. సర్వసభ్య సమావేశం

(మొదటి పేజీ తరువాయి ) :

కర్నూలు 16 వార్డుల్లో తాగునీటి సమస్య చాల ఉందని మెరుగు పరిచేందుకు అధికారులు వీలైనంత మేర చర్యలు తీసుకోవాలన్నారు. గోరుకల్లు నుండి కర్నూలుకు తాగునీరును తీసుకువచ్చేందుకు ముఖ్య మంత్రి సుముఖంగా ఉన్నారని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు అధికారులు తయారు చేయాలన్నారు వీధి దీపాలు, మరగుదొడ్లు, మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని రహదారులు మురుగు కాల్వల నిర్మాణంలో జాప్యం చేయవద్దని సూచిం చారు. కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని కోడుమూరు మూడువార్డులో తాగునీటి సమస్య పరిష ్క రించాలని మామిదాలపాడులో రహదారులు, మురుగుకాల్వలు నిర్మాణం చేపటా ్టలన్నారు సమావేశంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీఫ్‌కుమార్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్వో వెంకట లక్ష్మి, సూపరింటెండెంట్‌లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కౌన్సిల్‌లో అమోదించిన తీర్మాణాల్లో కొన్ని...**

సత్యనారాయణస్వామి దేవాలయం నుండి దేవనగర్ రైల్వేగేట్ వరకు ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉందన్న సీసీ రహదారి నిర్మించడానికి రూ.80 మంజూరుకు అమోదం. 29వ వార్డు నందు వివిధ కాలనీల్లో మేజర్ డిస్పోజుబుల్ ట్రైన్ నిర్మించుటకు రూ.1.52 కోట్లు కేటాయింపు, 35వ వార్డు భగవాన్ నగర్ గని గుంతల ప్రాంతంలో మురుగుకాల్వల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు, 39వ వార్డు బంజరా కాలనీ (చింతచెట్టు మసీదు వెనుక) నందు మురుగునీటి కాల్వల నిర్మాణాకి రూ.50 లక్షలు కేటాయింపు. 40 వార్డు నందు కేశవరెడ్డి స్కూల్ వెనుక మురుగుకాల్వల నిర్మాణానికి రూ.49 లక్షలు కేటాయింపు, 41వ వార్డు నందు మురుగుకాల్వల నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు, బెకారి కట్ట గరీబ్ నగర్ ప్రాంతాల పేర్లు న్యూనత భావం స్ఫూర్తిస్తున్నందువల్ల బేకారి కట్ట ప్రాంతాన్ని జనం అబ్దుల్ సలాం ఖాన్ సాహేద్ నగర్ ప్రాంతంగా కరింనగర్ ప్రాంతాన్ని డా.కెఎం ఇస్మాయిల్‌నగర్‌గా పేరుమారుస్తు తీర్మానించారు. 15వ వార్డు బుధవారపేట నందు మోడరన్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు రూ.50 లక్షలు కేటాయించారు. శ్రీరామ టాకీస్ వద్దనున్న సర్కిల్ పేరును శ్రీ బసవ సర్కిల్‌గా నామకరణం చేయుటకు తీర్మాణించారు. 20,21వ వార్డుల నందు శ్రీ లక్ష్మీనగర్ నందు సీసీ డ్రైయిన్ కల్వర్టు నిర్మాణానికి రూ.32.00 లక్షల కేటాయింపు. అవుట్ సోర్సింగ్ వర్కరుగా పనిచేస్తు చనిపోయిన జి భవాని, అలాగే అనారోగ్యకారణాలతో పనిచేయలేకున్న మైతపు లక్ష్మీదేవి, సి విజయలక్ష్మిల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడానికి ఆమోదించారు.

## సెలవుల్లోనూ..చదువుల బాధలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

దీంతో విద్యాను అభ్యసించేందుకు వెళ్లిన విద్యార్థులు అసలే వేసవి కాలం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందో ళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఫైర్ అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలోని ఆదోని బైపాస్ రోడ్డు నందు ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల, వీవర్స్‌కాలనిలో ఆంజనేయ స్వామి దేవాలయం పక్కనే ఉన్న వీధిలోని కాలేజీ, వీవర్స్‌కాలనీ, కొండవీటి ప్రాంతంలో జన నివాసాల మధ్య ఏర్పాటు చేసిన ఈ కళాశాలలపై తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని చుట్టు పక్కల కాలనీ ప్రజలు కోరుతున్నారు.

**- దృష్టిసారిస్తే అనేకం వెలుగులోకి..!** యూనివర్సిటీ అధికారులు, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఇలాంటి కళాశాలలపై లోతుగా విచారణ జరిపితే అనేక అక్రమాలు బయటపడే అవకాశాలుంటాయని పలువురు విద్యావేత్తలు అంటున్నారు. యాజమాన్యాల దోపిడీని ప్రత్యక్షంగా గమనిస్తున్న పలువురు అధ్యాపకులే కళాశాలల్లో జరిగే అక్రమాలపై చర్చించుకుంటున్నారు. యూనివర్సిటీ, ఉన్నత విద్యామండలికి అందించే సమాచారానికి..క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఏమాత్రమూ పొంతన ఉండడం లేదని కొన్ని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలోని కొన్ని కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇకనైనా యూనివర్సిటీ అధికారులు ఉన్నత విద్యామండలి అధికారులు స్పందించి ఇటువంటి కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు కోరుతున్నారు. మరి కళాశాలలపై చర్యలు తీసుకుంటారో..లేక కళాశాలల యాజమాన్యం ఇచ్చే ముడుపులు తీసుకొని వెళ్లిపోతారో వేచి చూడాల్సిందే మరి..?

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్

**ఆదోనిఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అభినందించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో డిప్యూటీ డీఈఓ వెంకట రమణ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో ఆదోని డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కుల సాధించిన 9 మంది విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి, సబ్ కలెక్టర్ వారి చేత విద్యార్థులకు బహుమానం అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను. మీరు నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు



సాగాలని సబ్ కలెక్టర్ సూచించారు. అలాగే, పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందించిన మద్దతుకు సబ్ కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు నిరంతర శ్రమతో ముందుకు సాగాలని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, మార్గనిర్దేశనం చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని తెలిపారు. అనంతరం, పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఆదోని మండలం అరేకల్ గ్రామంలోని మహాత్మా జోతిబాపూలే బి.సి బాలికల గురుకుల పాఠశాల (76 మంది విద్యార్థులు) మరియు ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని ఏపీ ఆర్ఎస్ పాఠశాల (79 మంది విద్యార్థులు) ప్రిన్సిపాళ్ల జె.యమునాదేవి మరియు పి.సామ్రాజ్యాన్ని సబ్ కలెక్టర్ గారు శాలువాతో సన్మానించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు: 1. పి. వైష్ణవి – 588 (ఆరెకల్, బిసి బాలికల పాఠశాల) 2. ఎన్.ఎస్. సందేశ్ – 584 (హోళగుంద, జిల్లా పరిషత్ హై స్కూల్) 3. సాకరై వర్ష – 582 (ఆదోని మున్సిపల్ హై స్కూల్) 4. సేవనాథ్ ఆచారి – 578 (నందవరం, మోడల్ స్కూల్) 5. జె. ప్రగతి – 573 (గోనెగండ్ల, జిల్లా పరిషత్ హై స్కూల్) 6. గొల్ల పార్వతమ్మ – 568 (పెద్దకడుబూరు, మోడల్ స్కూల్) 7. యం. మహమ్మద్ యాసిన్ – 566 (కౌతాళం, జిల్లా పరిషత్ హై స్కూల్) 8. షేక్ ఆఫ్రిన్ – 555 (కోసిగి, జిల్లా పరిషత్ హై స్కూల్) 9. తలారి గీతాంజలి – 544 (మంత్రాలయం, మోడల్ స్కూల్) ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఘనంగా పూజలందుకున్న దొర్వచెంచులక్ష్మీనరసింహస్వామి, వాసాపురం వెంకటేశ్వరస్వామి

**రుద్రవరం, ఏప్రిల్ 26, ప్రబాతవార్త**





మండలకేంద్రం అటవీతీరప్రాంతం, అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన దొర్వచెంచులక్ష్మీనరసింహస్వామి, వాసాపురం వెంకటేశ్వరస్వాములకు శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు దేవాలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో గోవిందనా మస్మరణ మధ్య స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు వారణాసిగోపిశర్మ, నరసింహ భక్తులకు ప్రత్యేక అభిషేకార్చనలు, కుంకుమార్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటుచేశారు.

## నెహ్రూనగర్‌లో ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభ

**పగిడ్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో శనివారం ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభ నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయం, విధానలను పద్ధతులను యూనిట్ ఇన్‌చార్జ్ పి.సుబ్బమ్మ వివరించారు. అనంతరం గ్రామంలోని పురవీదులలో ప్రకృతి వ్యవసాయ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరాలకు రాజేశ్వరి, వెలుగు సిసి ఉమామహేశ్వరి, గ్రామ పెద్దలు లోకానందరెడ్డి , డిజిటిల్ ఇన్‌చార్జ్ లలిత, వివోఏలు, రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపి మోడల్ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు

– ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు



**పగిడ్యాల, ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** పగిడ్యాలలోని ఏపి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పగిడ్యాల మండలంలో 10వతరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలు ఇంగ్లీషు మీడియం ఇంటర్మీడియెట్ ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి, ప్రథమ సంవత్సరం చేరడానికి చివరి తేదీ మే 22కావున పైన తెలిపిన గ్రూపుల యందు చేరడానికి ఆన్‌లైన్ ద్వారా ఓసి, బిసి, విద్యార్థులకు రూ. 200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.150లు ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు. దూర ప్రాంతాల అమ్మాయిలకు చక్కటి వసతిగృహం వసతి కలదనీ, ఏమి మోడల్ స్కూల్ కాలేజి నందు బాలురు , బాలికలు దరఖాస్తులు చేసుకోగలరని ఈ అవకాశం మండలంలోని విద్యార్థులందరు వినియోగించుకోవాలనీ, మరిన్ని వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు ను కళాశాలలో సంప్రదించాలనీ కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందజేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ కాలనీకి చెందిన పూల చిన్న సుబ్బరాయుడు(68) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. అనారోగ్యంతో సుబ్బరాయుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు సైతం డబ్బులులేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కైప నాగేంద్ర బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన బీసీ రాజారెడ్డి మానవత ధృక్పథంతో సుబ్బరాయుడు అంత్య క్రియల కోసం ఆయన కుమారుడు రవికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండల్లో ముందు జాగ్రత్తలు తప్పనిసరి

–డా.అమరనాథరెడ్డి

**రుద్రవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



:ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు తప్పని సరి అని రుద్రవరం మండలం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.అమరనాథ్ సూచించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం, మత్తునిద్ర,ఫిట్స్, పాక్షిక, పూర్తి అపస్మారకస్థితి వడదెబ్బ లక్షణాలన్నారు. ఎండతీవ్రత ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరిస్తూ ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ, రుమాలు కట్టుకోవాలన్నారు. కళ్లకు రక్షణకోసం సన్‌గ్లాస్ వాడాలన్నారు. తెల్లటి రంగు కలిగిన పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీరు తాగాలన్నారు. ఓఆర్ఎ స్ కలిపిన నీరు తాగాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసం, కొబ్బరినీరు, చల్లటినీరు తాగాలన్నారు. ఎండలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు తిరగరాదన్నారు. ఎండలో ఎక్కువగా శారీరక శ్రమ చేయరాదన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు వయోవృద్ధులుఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదని సూచించారు.

## శ్రీశైలం జలాశయం ముంపు గ్రామాలకు సాగునీరు అందించాలి




**కొత్తపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** శ్రీశైలం జలాశయం నిర్మాణంలో ముంపుకు గురైన గ్రామాలకు సాగునీరు అందించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. శనివారం శ్రీశైల ముంపు బాధితులతో కలిసి కొత్తపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ పొలాలు, ఇళ్లు త్యాగం చేసిన ముంపు బాధితులకు నేటివరకు పూర్తిస్థాయిలో పరిహారం అందలేదన్నారు. 98 జివో కింద ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని కొంతమందికి నామమాత్రంగా గుమస్తా ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అలా కాకుండా ప్రతి ఒక్క నిరుద్యోగ బాధితునికి వారి నైపుణ్యానికి అనుగుణంగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీటి మునక మండలాల్లో ప్రతి ఏకరాకు సాగునీరు పూర్తి ప్రభుత్వ నిర్వహణ బాధ్యతతో నీటి లభ్యతకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు జీవిత కాలాన్ని పెంచడానికి సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మించాలన్నారు. కృష్ణాబోర్డు కర్నూలులో ఏర్పాటు చేస్తు ముంపు గ్రామాలకు న్యాయం జరుగుతుందన్నారు.అనంతరం తహశీల్దార్ ఉమా రాణికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు భాస్కర్‌రెడ్డి, సుధాకరయ్య, పట్నం రాముడు, బాషా, శ్రీహరి, డాక్టర్ నాగన్న, కొక్కెరంచ గ్రామసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, అయ్యపురెడ్డి, సాయిరాం, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కూర్మా నారాయణ జయంతిని జయప్రదం చేయండి



**ఆస్పరి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అలిగిరి గ్రామ సమీప కొండల్లో వెలసిని శ్రీకూర్మా నారాయణ జయంతి వేడుకలకు ప్రతి ఒక్కరు పాలల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు నరేష్ తెలిపారు. శనివారం మురళీ చేతుల మీదుగా కూర్మా నారాయణ జయంతి వేడుకల గోడ పత్రికలను విడుదల చేశారు. జూన్ 7వ తేదీన జరిగే కూర్మానారాయణ 12వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆస్పరి మండలం(అశ్వపురి) హాలిగేర గ్రామ పరిధిలో ఈ దివ్యక్షేత్రం విరాజిల్లుతుంది. ఈ క్షేత్రంలో కూర్మా రూపంలో ఉన్న నల్లగుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీకూర్మానారాయణుడు ప్రక్కనే వెలసిన నీలకంఠేశ్వరుడు లోపల గల పుట్ట వీటన్నిటికి గొడుగు పడుతున్నట్లుగా స్వత సిద్దంగా ఏర్పడిన గృహ, ఉత్తరముఖ ద్వారం(వైకుంఠ ద్వారం)ద్వారానికి ఎదురుగా ఉన్న అతిప్రాచీనమైన అశ్వత్తవృక్షం శాఖలుగా విస్తరించింది. అందులో ఒక శాఖ నుండి 60 అడుగుల ఏటవాలుగ పెరిగి భూమినితాకి అక్కడి నుండి మరొక పెద్ద వృక్షంగ ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది. ఈ కొండ గట్టు చుట్టూ ఉన్న 9 పుట్టలను చూస్తువుంటే క్షీరసాగర మథనం జరుగుతున్నప్పుడు మంధరగిరిని చుట్టుకున్న వాసుకి సర్పరాజము కళ్ళముందు కనిపిస్తుంది. ఈశాన్య భాగంలో తల పర్వతం చుట్టూ ఉదరం వాయువ్యంలో వాలం(తోక)ఉన్నది. క్షేత్రానికి ఆగ్నేయంలో మరొక విశిష్టత కలిగిన నాగదేవతల పుట్ట కనిపిస్తుంది. తోక దగ్గర గల పుట్టనుండి నల్లగుట్టను చూస్తే తాబేలు ఆకారంతో గుట్ట కనిపిస్తుంది. మరియు గుట్టపై భాగంలో అమృత కలశం ఉంది.సహజ సిద్దంగా వాయువ్యంలో శమీవృక్షం ఉంది. ఈ కార్యక్రమంలో దుమ్మ వెంకటరాముడు, ప్రతాప్‌రెడ్డి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు న్యాయవాదుల వినతి



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఏర్పాటు చేయాలని శనివారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు బార్ అసోషియన్ ప్రెసిడెంట్ శరబయ్య, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర నాయకులు జాకీర్ హుస్సేన్‌తో పాటు పలువురు న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టు భవనంలో ఇప్పటి వరకు కలిసి ఉన్నటువంటి జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులు విడిగా లేకపోవడం వల్ల ఈ రెండు కోర్టులను ఒకటిగా నిర్వహిస్తున్నారన్నారు. దీంతో రెండు కోర్టుల్లోని కేసులు ఇక్కడే పరిష్కరించడంలో కాలయాపనతో సమయం వృథా అవుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు విడివిడిగా ఏర్పాటు చేస్తే సమయం వృథా కాదన్నారు. ప్రజలకు వేగవంతంగా తీర్పులు వెలుబడుతాయన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు చెరుకు వెంకటేవ్వర్లు, భాస్కర్, బలుపాల కుమార్ పాల్గొన్నారు.

## హాకీ సమ్మర్ కోచింగ్ ప్రారంభం

**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**



ఎస్‌పిజి హైస్కూల్ గ్రౌండ్స్‌లో డిఎస్ఎ(డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటి) వారి ఆధ్వర్యంలో శనివారం హాకీ ప్రీ సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ తహశీల్దారు జ్యోతిరత్నకుమరి, రిటైర్డు డిఎఫ్ఓ, హాకీ ఏపి ప్రెసిడెంట్ బి.చాణక్యరాజు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహశీల్దారు జ్యోతిరత్నకుమారి మాట్లాడుతూ ఉచిత సమ్మర్ హాకీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం, సాయంత్రం క్యాంపులో పాల్గొని మెళకువలు నేర్చుకుని క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. చాణక్యరాజు మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య పోటీతత్వం బాగా పెరిగిందన్నారు. నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే స్థాయికి చేరుకోవాలని సూచించారు. జెడ్ఎస్‌పి దివాకర్ మాట్లాడుతూ సమ్మర్‌లో పిల్లలు ప్రతిరోజు ఉచితహాకీ సమ్మర్ కోచింగ్‌లో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి ధృవపత్రాలు పొందే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్, మాణిక్యరాజు, రవిప్రకాష్, అజయ్, చార్లెస్, సుజి, లారెన్స్‌లతో పాటు డిఎస్ఎ ఫెన్సింగ్ కోచ్ లక్ష్మణ్, హాకీకోచ్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. కోచ్ శ్రావణ్ ఆధ్వర్యంలో నెలరోజులు సాగే క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపర్లపల్లె గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలి



**తుగ్గలి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** మండల పరిదిలోని ఉప్పర్లపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతు ఏపిఓ కు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ పనులు పూర్తి అయి రెండు నెలలు అయ్యాయని దీంతో ఉపాధి కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని కావున అధికారులు వెంటనే స్పందించి కూలీలకు పనులు కల్పించి వలసలను నివారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు, ఈరమ్మచ, రంగమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో 500 పైన మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహ బహుమతుల



**పత్తికొండ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** పత్తికొండ డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలలో చదువుతన్న విద్యార్థులకు ఇటీవలే విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 500 పైన మార్కులు సాధించిన అయిదు మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున డాక్టర్.సుంకన్న నగదు బహుమతులను అందజేశారు. డాక్టర్.సుంకన్న వసతి గృహాలలో చదువుకుంట్ను విద్యార్థులను ప్రోత్సాహించేందుకు డివిజన్ పరిధిలో ఎంత మంది అయిన 500పైన మార్కులు సాధిస్తే అంత మందికి రూ.5 వేలు చొప్పున బహుమతి ఇస్తానని, ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అయినందన పేద పిల్లలను ప్రోత్సాహించేందుకు ఆయన చేపట్టిన కార్యక్రమంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయ మాట్లాడుతు పేద విద్యర్థులు అన్ని రంగాలలో రాణించాలని అందులో విద్య ప్రధానమైనదని, తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని బాగ చదవాలని నా సహాకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అనంతరం 558, 519 మార్కులు సాధించిన వైష్ణవి, శివనాయక్ లకు నగదు బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్థభ్ల్యూఓ బాబు, వార్డెన్లు నాగరాజ్, రమేష్,వెంకటరాముడు, పావని, బారతి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను ఏరివేయాలి

**ఆస్పరి,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** జమ్ముకాశ్మీర్‌లో పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను ఏరివేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు సోమశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో అంబేద్కర్ సర్కిల్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి వెంకప్ప ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రొవత్తుల ర్యాలీ చేసి ఇరసన తెలిపారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు భారతదేశంలో హిందువులు ముస్లింలు సోదర భావంతో మెలుగుతారని భారత్‌లో అలజడులు సృష్టించేందుకు ఉగ్రవాదులు దాడులు జరిపారని అలాంటి వారిని వెంటనే ఏరివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కార్యదర్శిలు తెవుల వీరేష్, తలారి హానుమేష్, మండల నాయకులు మహాదేవ, వీరేంద్ర, మహేష్,ధనుంజయ, మునిస్వామి, సురేష్. మహేంద్ర, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే మండల సర్వసభ్య సమావేశం

**హోళగుంద ఏప్రిల్ 26, ప్రబాతవార్త**



మండలంలోని ఉన్న సమస్యల పరిష్కారం కోసమే సర్వసభ్య నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయా లలిత ఎంపీపీ నూర్జహాన్ బి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ అన్నారు ఈ సందర్భంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.గ్రామీణ ప్రాంత ప్రజలు మౌలిక వసతులు, వసతుల కల్పనలో ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి విద్యా,విద్యుత్ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు.ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా త్రాగునీరు, రోడ్డు సమస్యలపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరిగిందని అన్నారు. రైతులు వ్యవసాయ పరికరాల కోసం సంబంధిత రైతు సేవ కేంద్రం నందు దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ డ్రోన్ శిక్షణ కొరకు ఆసక్తి కలిగిన వారు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకుంటే అలాంటివారికి ఉచితంగా విజయవాడ నందు డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ అందించి సర్టిఫికెట్ అందజేస్తామని అన్నారు. హార్టికల్చర్ అధికారి హరేంద్ర మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలని తద్వారా దిగుబడి పెరిగి వ్యవసాయం లాభదాయకంగా మారుతుందని అన్నారు. హార్టికల్చర్ శాఖ వారు వివిధ పండ్ల తోటలకు పూల తోటలకు సబ్సిడీ అందజేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గజ్జహళ్లి ఎంపిటిసి కెంచప్ప మాట్లాడుతూ గజ్జహళ్లి పీ.హెచ్.సి నందు సౌకర్యాలు సరిగా లేవని, రోగులు ఆదోని తదితర దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వైద్యాధికారులతో చర్చించారు. అదేవిధంగా కోగిలతోట సర్పంచ్ నాగప్ప మాట్లాడుతూ కోగిలతోట గ్రామంలో నిర్మించిన సచివాలయం స్థల వివాదాన్ని పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు,ఎంపీపీ తనయుడు ఈసా,ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సచివాలయం2 భవనం ప్రారంభం.

**హోళగుంద ఏప్రిల్ 26, ప్రబాతవార్త** ఏప్రిల్ 26 సచివాలయం 2 లో ఉన్న ప్రజలు ఈ సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయ లలిత పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మలు అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ అయోధ్య నగర్ సినిమా రోడ్డు కాలనీ ఈ బీసీ కాలనీ సంబంధిత ప్రజలు ఈ సచివాలయంలోకి రావాలని సూచించారు సచివాలయం ద్వారా 32 ప్రభుత్వ అందుబాటులో ఉంటాయన్నారు స్థానిక సినిమా రోడ్డు వద్ద ఉన్న సచివాలయం 2 భవనాన్ని ఎంపీడీవో విజయా లలిత, జడ్పిటిసి కురువ బుజ్జమ్మ, సర్పంచ్ తనయుడు పంపాపతి, కూటమి నాయకులు డాక్టర్ తిప్పయ్య ,చిదానంద, పంపాపతి, ఎంపీపీ తనయుడు ఈసా, పి ఆర్ ఏ యమునప్ప,పంచాయతీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ తదితరులు నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్థలదాత జంబాపురం బసవ కు శలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు సచివాలయం ద్వారా సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింధువాళ్లం గాదెమ్మ, వైకాపా సీనియర్ నాయకుడు సింధువాళం హనుమప్ప,అడ్లిగి మల్లయ్య, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు మురళీధరాచారి, ముదటమాగి ఇర్ఫాన్, బిజెపి ఉలిగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం మెడికల్ కళాశాల 2025 ఉత్తమ సైక్రియాట్రీ పోస్టుగ్రాడ్యుయేట్

: విద్యార్థికి బంగారుపతకం ప్రదానం

**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

శాంతిరాం మెడికల్ కళాశాల మానసిక వైద్యశాఖ అధిపతి, ప్రొఫెసర్ డా.పిఎన్.మూర్తి 2025 సంవత్సరం నుంచి ఉత్తమ సైక్రియాట్రీ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రతి ఏటా బంగారుపతకాన్ని ప్రదానం చేయడానికి ప్రోత్సాహక పతకాన్ని స్థాపించారు. 2025కు గాను డా.పి.ప్రజ్ఞ అనే సైక్రియాటీ పిజి విద్యార్థికి డా.పిఎస్.మూర్తి పతకాన్ని అందజేశారు. తదుపరి 20సంవత్సరాల పాటు ఈ బంగారుపతకాన్ని వార్షికంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్, శాంతిరాం మెడికల్ కళాశాల, జనరల్ హాస్పిటల్ చైర్మన్ డా.మిద్దెశాంతిరాముడు హాజరై ఉత్తమ పిజి విద్యార్థికి బంగారుపతకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం మెడికల్ కళాశాల చైర్‌పర్సన్ డా.ఎం.మాధవీలత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘురాం, మేనేజింగ్ డైరెక్టర్ డా.రవిబాబు, ప్రిన్సిపాల్, మెడికల్ సూపరింటెంట్, ఆర్ఎంఓ మానసిక వైద్య విభాగం అధ్యాపకులు, పిజి విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల సెవెన్‌హిల్స్ హాస్పిటల్ అరుదైన మోకాలి శస్త్రచకిత్స



**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని సెవెన్‌హిల్స్ హాస్పిటల్ అరుదైన మోకాలి శస్త్రచికిత్స నిర్వహించామని హాస్పిటల్ చైర్మన్ మారుతికుమార్ శనివారం తెలిపారు. నంద్యాల వాసి సత్యనారాయణకు డాక్టర్ క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శస్త్రచికిత్స జయప్రదమైనట్లు డైరెక్టర్ జి.పి.సుధామోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అరుదైన మోకాలి శస్త్రచికిత్సకు కేరాఫ్ అ డ్రస్ సెవెన్ హిల్స్ హాస్పిటల్ అని తెలిపారు.

## ఉపాధి పనులు పకడ్బందీగా చేపట్టాలి

:- పనికి హాజరు కాని వారు పేర్లను మస్టర్‌లో రాస్తే చర్యలు తప్పవు

:- ఉపాధి కూలీలు పూర్తి వేతనం అందేలా పనులు చేయాలి : ఏపిఓ చంద్రశేఖర్



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి పనులను ఎలాంటి అవకతవకలు,అక్రమాలు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని, పనికి హాజరు కాని వారు పేర్లను మస్టర్‌లో రాస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని పనికి వచ్చే ఉపాధి కూలీలు వారికి దినసరి వేతనం పూర్తిస్థాయిలో అందేలా పనులు చేయించాలని ఏపిఓ చంద్రశేఖర్ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఉపాధి పనులను ఏపిఓ చంద్రశేఖర్ ఆకస్మికంగా పరిశీలించారు. పని ప్రదేశంలోనే ఉపాధి కూలీలకు సమావేశం నిర్వహించి ఉపాధి పనుల అమలుపై కూలీల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి పనులకు జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరు పనులు రావాలని కొంతసేపు పనిచేసి వెళ్లకుండ ఉపాధి సిబ్బంది కూలీలకు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. పనులకు వచ్చే వారు మాత్రమే మస్టర్‌లో పేర్లు రాసుకోవాలని ఇళ్ల దగ్గర ఉండే వారి పేర్లను కూడా పనికి వచ్చినట్లు మస్టర్‌లో రాసుకుంటే పనికి వచ్చే వారికి వేతనం తక్కువ పడుతుందన్నారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కూలీలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలోనే కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యకమంలో టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, తదితరులు పాల్గొనా న్నరు.

## ఏప్రిల్ 29 30 న ఆంగ్రు వజ్రోత్సవాలు

**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఏప్రిల్ 29 30న జరుగు ఆంగ్రు వజ్రోత్సవాలు విజయవంతం చేయాలని ఆచార్యా ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము ఆవిర్భావం చెంది (1964 2024 ) 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫామ్ లో వజ్రోత్సవ వేడుకలను నిర్వహిఇస్తున్నట్లు బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి తెలిపారు.శనివారం ఈ సందర్భంగా ఆయన బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం లో మీడియా తో మాట్లాడుతూ చిన్న కమతాల్లో సుస్థిరమైన నికర ఆదాయం పొందగలిగే సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. రైతులు భారీగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## ఎమ్మిగనూరు పురపాలక సంఘం

**లైసెన్సుల కోసం దరఖాస్తు**

భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడానికి ఆసక్తి ఉన్న టెక్నికల్ సర్వేయర్లు, ఇంజినీర్లు లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనరు N.గంగి రెడ్డి కోరారు. ఇందు కొరకు ఐ.టి.ఐ. లో సివిల్, డిప్లమో సివిల్, బి.టెక్. (సివిల్) పూర్తి చేసిన అభ్యర్థులు మునిసిపల్ కార్యాలయానికి వచ్చి అర్హత కలిగిన సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్నీ అర్హతలు ఉన్నవారికి L.T,P. లైసెన్సులు మంజూరు చేయదమని తెలిపినారు.

కమీషనరు ఎమ్మిగనూరు,
పురపాలక సంఘం

# గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :**



గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగనిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో గర్భస్థ పిండ లింగనిర్ధారణ, ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నిషేధిత చట్టంలోని నిబంధనలమేరకు స్కాన్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠినచర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ప్లెక్సీలు, బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. స్కాన్‌సెంటర్లు ప్రతి ఐదు సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెలరోజుల ముదు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. హైపవర్ మిషన్ వినియోగించనట్లయితే రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు జరుగకుండ పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్టిఆర్ వైద్యసేవ క్రింద ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందించకుండ నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో 33 ఫిర్యాదులు నమోదు అయ్యాయని, వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. జిల్లా మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, సిఐ సూర్యమౌళి, మదర్ సొసైటీ ఎన్‌జిఓ రామారావు, ఇంచార్జి డిసిహెచ్ఎస్ డా.ఓ.లలిత, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ డా.రూపేంద్రనాథరెడి్డ, ఇంచార్జి డెమో కె.రవీంద్రనాయక్, జిల్లా మానిటరింగ్ అధికారి సుమలత, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానం మరోవ్యక్తికి పునర్జన్మ : జిల్లా కలెక్టర్

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః**




అవయవదానం మానవతాకోణంతో చేసే గొప్ప పని అని అవయవదానంతో మరోక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కిమ్స్ హాస్పిటల్‌లో అవయవదానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవయవదానం కేవలం దానం కాదు కొన్ని జీవితాల్లో వెలుగులు నింపే అచరణ అని తెలిపారు. అవయవాలను దానం చేయడం ద్వారా అవసరమైన వారికి కొత్త జీవితం దొరుకుతుందని చనిపోయిన తరువాత కూడ బతికివుండే అవకాశం కలిగిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 50కి పైగా కిడ్నీమార్పిడి చేయడం గొప్పవిషయమని అభినందించారు. శరీరంలో ఒక భాగాన్ని తీసి ఇవ్వడం చిన్న విషయం కాదన్నారు. ప్రేమతో మానవతా కోణంతో మాత్రమే అవయవదానం సాధ్యమని కలెక్టర్ తెలిపారు. ఇదేవిధంగా జీవన్‌ధాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవయవదానాన్ని అమలు చేస్తున్నాయని ఈ గొప్ప పనిని అందరు ప్రోత్సహించి అపదలో ఉన్నవారికి అవసరమైన వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కిమ్స్ ఆసుపత్రిలో ఆధ్వర్యంలో జీవన్‌ధాన్ ద్వారా లక్ష అవయవదానాలను లక్ష్యంగా చేర్చుకోవడం జరిగిందన్నారు. కార్య క్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.భాస్కర్‌రావు, డిఎంహెచ్‌ఓ డా.శాంతికళ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కిమ్స్ ఆసుపత్రి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం పాత రికార్డులు అడిట్ అధికారులు పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్26,ప్రబాతవార్త**

శ్రీశైలదేవస్థానంలో గత మూడు సంవత్సరములకు సంబందించిన పాత రికార్డులను కర్నూలు,నంద్యాల జిల్లాలకు చెందిన ప్రత్యేక అడిట్ అధికారులు సుమారు 8మంది వరకు శ్రీశైలం చేరుకోని రికార్డులను పరిశీలించడం జరుగుతుందని శ్రీశైలం అసిస్టెంట్ అడిట్ ఆధికారి నీలం రమేష్ తెలిపారు.ఈక్రమంలోనే కర్నూలు జిల్లా ఆర్.డి.డి గోవిందప్ప ఉత్తర్వుల మేరకు అడిట్ అధికారులు డిప్యూటేషన్‌పై రావడం జరిగిందని వివరించారు.అదే విధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన అడిట్ వివరాలను తిరిగి స్థానిక ఏఓకు వివరాలను తెలియపరచడం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు 2018,19,20,22,23 సంవత్సరాల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.ఈ రికార్డుల తనిఖీలకు సంబందించి దేవస్థానం సిబ్బందికి శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు అడిట్‌కు సంబందించిన వివరాలు మరియు రికార్డులను అందుబాటులో ఉంచే విధంగా దేవస్థానం అధికారులకు సూచించడం జరిగిందని వెల్లడిపరిచారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**నందవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః**



మండల పరిధిలో ముగతి గ్రామంలో అప్పుల బాధ భరించలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు నందవరం ఎస్ఐ కేశవ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ముగతి గ్రామంలో బోయ గుంటన్న కుమారుడు బోయ రంగన్న (55) ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాల పంట సాగుకు సుమారు రూ.25 లక్షలు ఖర్చుచేసి నష్టం వాల్లింది. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురయి గురువారం సాయంత్రం పొలంలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ సమయంలో అక్కడున్న వ్యవసాయ కూలీలు గమనించి స్థానిక ఎమ్మిగనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం అర్థరాత్రి చికిత్సపొందుతూ కోలుకోలేక మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. భార్య శాంతమ్మ, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. రంగన్న మృతదేహం వద్ద భార్య, కొడుకులు, బంధువులు గుండెలు విరిసేలా రోధిస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## అడుగడుగునా తనిఖీలు చేపడుతున్న పోలీసులు



**బేతంచెర్ల, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో సీఐ డి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం అడుగడుగునా తనిఖీలు చేశారు. పట్టణంలోని వివిధ లాడ్జిలల్లో తనిఖీలు నిర్వహించి అక్కడ ఉంటున్న ఇతర ప్రాంతాల వ్యక్తుల వివరాలు, వారు ఏ పనిమీద వచ్చారో అన్న వాటి పై ఆరా తీశారు. ప్రతి సమాచారం పోలీసులకు తెలిసే విధంగా ఉండాలని లాడ్జిల నిర్వాహకులకు సీఐ సూచించారు. అలాగే వాహనాలను తనిఖీ చేస్తూ వాటిలో ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన చోదకులకు అతివేగంగా వెళ్లవద్దని, రోడ్డు నిబంధనలు పాటించ కుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు ఎస్ఐలు రమేష్‌బాబు, తిరుపాలు, సిబ్బంది ఉన్నారు.

## హుండి లెక్కింపుతో కొలనుభారతి క్షేత్రానికి ఆదాయం



**కొత్తపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః**

కొలనుభారతి క్షేత్రానికి హుండి లెక్కింపుతో ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం దేవాదాయశాఖ తనిఖీ అధికారి హరిచంద్రారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటనాయుడు సమక్షంలో హుండి లెక్కింపు చేపట్టారు. గతమూడు నెలలుగా భక్తులు హుండిలో కానుకల ద్వారా సమర్పించిన సొమ్మును లెక్కించగా రూ.2,06,821లు ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. దుకాణాల వేలం పాటతో రూ.3.47 లక్షల ఆదాయంః కొలనుభారతి క్షేత్రంలో దుకాణాల వేలం పాటలో రూ.3.47 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం దుకాణాల వేలం పాట నిర్వహించగా టెంకాయలు అమ్ముకోవడానికి రూ.69 వేలు, మిశ్రమ బియ్యం అమ్ముకునేందుకు రూ.1.60 లక్షలు, పూజా సామాగ్రి కిట్లు అమ్ముకోవడానికి రూ.1.18 లక్షలు వేలం పాట పాడడంతో రూ.3.47 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆయన వివరించారు.

# పట్టణంలో శాంతిభద్రతలే లక్ష్యం..!

**: ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆదేశాలతో ముమ్మరంగ తనిఖీలు**



**ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రబాతవార్త**

పట్టణంలో శాంతి భద్రత లక్ష్యంగా అంటూ ఆత్మకూరు అర్బన్ సీఐ రాము అన్నారు శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో అనుమానంగా ఉన్న ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు దొంగల పట్ల ప్రమతంగా ఉండి విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయాణికులకు సూచించారు అనంతరం లాడ్జింగ్ లలో తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన లైసెన్సులు ఇన్సూరెన్స్ రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ రాము మాట్లాడుతూ.... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ ఆదేశాలతో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కింద తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు అసాంఘిక శక్తులకు కొమ్ము కాస్తే సహించేది లేదని చెప్పారు పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని



తెలియజేశారు చిన్న విషయాలకు తగాదాలు పడుతూ తరచుగా వివాదాస్పదంగా ఘర్షణలు చేసుకుంటూ ఉంటే కేసులు తప్పవని హెచ్చరించారు ముఖ్యంగా వాహనదారులు చట్టాలకు విరుద్ధంగా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు ఎవరైనా పట్టణంలో అనుమాన స్పదంగా తిరుగుతే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు నేర చరిత్ర నియంత్రించే విధంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిగా ఉంచిందని సూచించారు ప్రజలకు ఉన్న సమస్యలపై పోలీసులను ఆశ్రయిస్తే ఆ సమస్యల్ని సామరస్యంగా పరిష్కారం చేస్తామని సిఐ రాము పట్టణ ప్రజలకు భరోసా కల్పించారు మీరు వెంట ఎస్ఐ పోలీస్ సిబ్బంది ప్రత్యేక పోలీస్ బృందం పాల్గొన్నారు

## మద్దిలేటయ్యలో భక్తుల మధ్య గొడవ

**– ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

బేతంచెర్ల, ఏప్రిల్26, ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలో శనివారం భక్తులు గొడవపడ్డారు. ఇరువర్గాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఓర్వకల్లు మండలం ఉసేనాపురానికి చెందిన భక్తుడు తమ బంధువులతో కలిసి స్వామి మొక్కు తీర్చుకునేందుకు కార్యక్రమం నిర్వహించేందుకు వచ్చాడు. అలాగే నంద్యాల పట్టణంలోని బీబీనగర్‌కు చెందిన ఓ భక్తుడు మొక్కు తీర్చుకునేందుకు బంధుమిత్రులతో కలిసి క్షేత్రానికి రావడం జరిగింది. అయితే నంద్యాల బీబీనగర్‌కు చెందిన భక్తుడి ఓ మహిళ పట్ల ఉసేనాపురానికి చెందిన భక్తుడి మనషులు అసభ్యకరంగా ప్రవర్తించారని ఇరువర్గాలు గొడవ పడినట్లు తెలిసింది. ఇరువర్గాల మధ్య గొడవ తీవ్రరూపం దాల్చడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

## సిఐకు ఉత్తమ ప్రశంసాపత్రం

**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:**




మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులుకు శనివారం ఉత్తమ ప్రశంసా పత్రం లభించింది.విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లాఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఈ ప్రశంసాపత్రాన్ని అందజే శారు. సిఐతోపాటు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్,హెడ్ కానిస్టేబుల్ వీరేష్, కానిస్టేబుల్స్ రామకృష్ణ,ఎం. వీరేష్‌లకు సైతం ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్‌పి ఆకాక్షించారు.

## వైస్ చాన్సులర్‌గా నియమితులైన పి.చంద్రశేఖర్‌కు అభినందనలు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః**

డా.ఎన్టీఆర్ యూనివర్శిటి అఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సులర్‌గా కర్నూలు మెడికల్ కళాశాలకు చెందిన సీనియర్ కార్డియాలజిస్టు డా.పుల్లాల చంద్రశేఖర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించడంతో చేయడంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ అమోదం తెలిపిన సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం దార్ల సమాఖ్యామాజీ చైర్మన్ వై నాగేశ్వర్‌రావు యాదవ్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్ కర్నూలు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, టిడిపి రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కె మహేష్‌గౌడ్‌లు కర్నూలు ఉమ్మడి జిల్లా టిడిపి తరుపున చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు, పుల్లాల చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అంచలంచలుగా వైస్ ఛాన్సులర్ పదవిని అధిరోహిం చారని రాయలసీమ ప్రాంతం నుండి మొదటిసారిగా డా.పి చంద్రశేఖర్ ఈపదవిలో నియమితులు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె చంద్రకాంత్, పెరపోగు రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 50 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతం.

**: డాక్టర్ హేమంత్ కుమార్ కు సన్మానం**

**ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**




ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవ ద్వారా 50 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతం చేసిన ఎమ్మిగనూరు పట్టణంలోని శివ టాకీస్ వెనక ఉన్న ఆర్ కే కంటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ హేమంత్ కుమార్ శనివారం పట్టణంలోని ఆర్కే కంటి ఆసుపత్రి లో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించుకున్న 50 మంది సమక్షంలో డాక్టర్ హేమంత్ కుమార్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ వై గౌడప్ప గౌడ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌడప్ప మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవా ద్వారా 50 మంది కు కంటి ఆపరేషన్లు ను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ హేమంత్ కుమార్ ను ప్రతి ఒక్కరూ అభినందించాలి.భవిషత్తు లో కంటి ఆపరేషన్లు అవరమయ్యే వారు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేసుకోవచ్చునని సూచించారు.ఇటువంటి వైద్య సేవలు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆర్కే ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హేమంత్ కుమార్ తండ్రి రాజేంద్ర ప్రసాద్, జీసస్ టెంపుల్ పాస్టర్ సోలోమన్, న్యాయవాది చార్లెస్, గీతామందిర్ సభ్యులు నటరాజ్ స్వామి తో పాటు కంటి ఆపరేషన్లు చేసుకున్న 50 మంది కూడా పాల్గొన్నారు.

# గ్రామాల స్వచ్ఛత పరిశుభ్రత లక్ష్యం



**ఆదోని రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త.**

ఆదోని నియోజకవర్గ పరిధిలోని బల్లెకల్ గ్రామంలో గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్చ భారత్, స్వచ్చ ఆంధ్ర, స్వచ్చ ఆదోని కార్యక్రమం గ్రామాల స్వచ్ఛతే, గ్రామాల పరిశుభ్రంగా ఉంచడమే మా సైన్యం ఏకైక లక్ష్యం అని గుడిసె ఆది కృష్ణమ్మఅన్నారు గ్రామాల్లో ప్రజలందరికీ పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్న గుడిసె అధి కృష్ణమ్మసేవా సైన్యం బల్లెకల్ గ్రామంలో తాగునీటి వ్యవస్థ మరియు డ్రైనేజీ వ్యవస్థ చాలా అధ్వానంగా ఉంది. ప్రజలందరూ కూడా వెంటనే వాళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సానిటైజేషన్ డిపార్ట్మెంట్ కూడా ఒక్కరే ఉండడం వలన డ్రైనేజీ క్లీన్ చేయడానికి చాలా ఇబ్బందిగా మారిందని చెప్పి కంప్లైంట్ చేస్తున్నారు. వడ్డెగిరి సంబంధించిన 150 కుటుంబాల ఇళ్లకు తాగునీటి వ్యవస్థ పూర్తిగా లేదు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉంది మరియు మంచినీటి పైపు లైన్లు కూడా డ్రైనేజీలో కలవడం వలన నీళ్లు కలుషితమై ఆరోగ్యం చెడిపోతున్నాయని గ్రామస్తులు అందరూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో బల్లెకల్ సర్పంచ్ లోకేష్, మాజీ ఎంపీపీ మురళి, సాదిక్ వలి బల్లెకల్ బసవరాజ్ రామాంజనేయులు, లక్ష్మీ రెడ్డి, నారాయణరెడ్డి, గోవిందప్ప, రమేషు గోపాల్, నరసయ్య, గిడ్డయ్య రామాంజిని, గోవిందు, నారాయణస్వామి, బైచిగేరి ఓంకార్ , గణేకల్ మల్లయ్య ఎల్లప్ప బంగారు బాబు సవరప్ప, పెసల్ బండ పురుషోత్తం, మండగిరి బాబురావు, ఆటో రెడ్డి, జిలాన్, నాగానాతనహళ్లి రవి, కపటి మహాదేవ, వర్మ, జగదీష్, మాంత్రిక వెంకటేష్, మునిస్వామి, ఖాసీం, అశోక్, కుప్పగల్ హనుమంత్, అంజి, తిక్కస్వామి, భోజప్ప, రవి, తిమ్మప్ప, రాఘవరెడ్డి భరత్ వీరేష్ నాగరాజ్ భాస్కర్ హరి పెద్ద తుంబలం నరసప్ప, రాముడు, గోవిందుడు, పాడేగల్ రామంజి ఎల్లప్ప, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గుడిసె కృష్ణ మొక్క సేవా సైన్యం ఈ సమస్యలన్నీ తెలుసుకొని ఎమ్మెల్యే గారు దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## సర్వేర్లకు శిక్షణ

**ఆదోని ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



ఆదోని పట్టణంలోని వి. ఎస్.బి ఫంక్షన్ హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ సంబంధించి డివిజన్ స్థాయిలో రెవెన్యూ, సర్వేయర్ సిబ్బంది శిక్షణ, మరియు సమీక్ష సమావేశం నిర్వహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ . ఈ కార్యక్రమంలో డివిజన్లోని తహశీల్దార్లు, రీ సర్వే తహశీల్దార్, ఉప తహశీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, రిటైర్డ్ తహశీల్దార్ ఈరన్న, ఉప తహశీల్దారు రాజన్న, రెవెన్యూ, సర్వేయర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్



**నందికొట్కూరు,ఏప్రిల్ 26.ప్రభాతవార్త:**

పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫేర్వెల్ సెలబ్రేషన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల యాజమాన్యం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా కళాశాల చైర్మన్ ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళికతో బాగా చదివి భవిషత్తులో ఉద్యోగాలు పొంది ఉన్నతస్థాయికి చేరుకోవాలని అప్పుడే తల్లిదండ్రులకు, కళశాలకు మంచి పేరు వస్తుందన్నారు. అనంతరం ఇటీవలే వెలువడిన డిగ్రీ ఫలితాల నందు యయూనివర్శిటి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఓ విద్యార్థి బాహుబలి పాత్రలో అందరిని అకట్టుకున్నాడు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.ఎన్.సత్యనారయణ, కళాశాల డైరెక్టర్లు డా.శ్రీనివాసరెడ్డి, ఎస్.రమేష్‌రెడ్డి, బి.శ్రీకాంత్, ఎం.రమేష్, పి.శ్రీనాథ్,శారదాదేవి, శ్లోకా ప్రిన్సిపల్ కవిత పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై ముగిసిన శిక్షణ

**– శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధృవపత్రాలు, తేనెటీగల పెట్టెలు పంపిణీ**




**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో చెంచుకుటుంబాలకు తేనెటీగల పెంపకంపై నిర్వహించిన ఏడురోజుల శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటప్రసాద్, సహ పరిశోధన సంచాలకులు ఎడిఆర్ డా.జాన్సన్, జిల్లా వ్యవసాయధికారి మురళీక్రిష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ చెంచుల జీవనోపాధిని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తేనెటీగలకు అవసరమైన బాక్సులను పంపిణీచేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా డా.ఎం.జాన్సన్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల వారు మాట్లాడుతూ ఏడురోజుల శిక్షణ కార్యక్రమం తేనెటీగల పెంపకంలో శాస్త్రీయ పద్దతులు అవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుటకు దోహదపడుతుందన్నారు. తేనెటీగల పెంపకం చేపట్టినట్లయితే తేనెటీగల వలన పంటసాగులో పుష్పాలన్నీ బాగా ఫలదీకరణం చెంది అధికదిగుబడి పొందటానికి తేనెటీగల పెంపకం దోహదపడటంతో పాటు వీటి పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రైతులకు సూచించారు. ముఖ్యఅతిథి జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ మాట్లాడుతూ తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయపద్ధతిలో చేపట్టి తేనెటీగలకు ఏమాత్రం హాని కలుగకుండ తేనె తీయడం వలన తేనెటీగలను పరిరక్షించినట్లు అవుతుందనిఇ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ ఎజి.నాయక్ మాట్లాడుతూ వ్యవసాయశాస్త్రవేత్తలు, వారి సిబ్బంది, వెలుగు సిసి వీరన్న గ్రామప్రజలు పాల్గొన్నారు. శిక్షణ పొందిన వారికి తేనెటీగల పెంపకానికి తేనెటీగల పెట్టెలు అందజేశారు. ఏడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## మండలంలో పాకిస్తానీలు ఎవరైనా ఉంటే దేశం విడిచి వెళ్లండి

**– తహసీల్దార్ ప్రసాదరాజు**

**దేవనకొండ, ఏప్రిల్26, ప్రభాతవార్త;**

మెడికల్ వీసా, లాంగ్ టర్మ్ వీసా, అఫీషియల్ వీసాపై మండలంలో ఎవరైనా పాకిస్తానీలు ఉంటే తక్షణమే దేశం విడిచి వెళ్లాలని తహసీల్దార్ ప్రసాద్‌రాజు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఎవరైనా మండలంలో ఉంటే వెంటనే వారు దేశం విడిచి వెళ్లాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.